# IMMANUEL BIBLE COLLEGE

Christianpet  NIDUBROLU

# యేసు కారణంగా పాపాలు

# ఉచితంగా క్షమించబడును

# అని చూపించుట




## సువార్త ప్రకటనా పనికి

## దశల వారీగా మార్గదర్శి

**By Pastor Bruce Naumann**
**Presented to the CLCI Seminary**
**by Rev. Peter Evensen,**
**September of 2017**

# మిమ్ములను మీరు ఒక దేవదూతలా భావించండి

**లూకా 2:8-11**



**8 ఆ దేశములో కొందరు గొఱ్ఱల కాపరులు పొలములో ఉండి రాత్రివేళ తమ మందను కాచుకొనుచుండగా 9 ప్రభువు దూత వారి యొద్దకు వచ్చి నిలిచెను; ప్రభువు మహిమ వారి చుట్టు ప్రకాశించినందున, వారు మిక్కిలి భయపడిరి. 10 అయితే ఆ దూత భయ పడకుడి; ఇదిగో ప్రజలందరికిని కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయు చున్నాను; 11 దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టి యున్నాడు, ఈయన ప్రభువైన క్రీస్తు.**

పరిశుద్ధ గ్రంథంలో దూత యొక్క ప్రాథమిక అర్థం **"వార్తాహరుడు"**. మీరు రక్త మాంసాలు గలిగిన వ్యక్తి అయినప్పటికీ, మీ దేవుని సంఘానికి మీరు దేవుని వాక్యాన్ని ప్రకటించినప్పుడు మీరు దేవుని దూతగా ఉన్నారు. గొర్రెల కాపరులుకు ప్రకటించిన దేవదూతలాగే, మీ దగ్గర అందరితో పంచుకోవడానికి సువార్త ఉన్నది!! నీ పరిసర ప్రజల దగ్గర పాపం ఉన్నది మరియు వారికి రక్షకుడు అవసరం. యేసే ఆ రక్షకుడు!



## నీ దగ్గర సత్యం ఉన్నది

**యోహాను 17:17**

“సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము; నీ వాక్యమే సత్యము.”

**ప్రజలను పరిశుద్ధ పరచేది శక్తివంతమైన దేవుని వాక్యం. వాక్యము ద్వారా, పరిశుద్ధాత్మ పాపమును గురించిన వేదన మన హృదయములో కలిగించును, తదుపరి యేసు యొక్క మరణము మరియు పునరుత్థానము ద్వారా దొరకు క్షమాపణ కానుక వలన హృదయంలో ఆనందం నింపబడును. దేవుని వాక్యమే సత్యము. దానిలో దేవునికి ప్రజలను తీసుకొచ్చే గొప్ప శక్తి ఉంది. అందుకే మనం ప్రకటించేటప్పుడు మనం విశ్వాసంతో ప్రకటించవలసి యున్నది.**

## <u>నీ గురి</u>




**2 తిమో . 2:15**

దేవునియెదుట యోగ్యునిగాను, సిగ్గుపడ నక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచు కొనుటకు జాగ్రత్తపడుము.

**<u>"చదువుట"</u> –** మీరు ఇతరులకు నేర్పించాలంటే పరిశుద్ధ ఆత్మ మీకు బోధించుట ముఖ్యం. కాబట్టి దేవుని వాక్యమంతటిని క్రమంగా పఠించడం మరియు అధ్యయనం చేయడం చాల ముఖ్యం. ఒక ప్రసంగం సిద్ధం చేసిటప్పుడు, మీరు దేవుని వాక్యాన్ని జాగ్రత్తగా అధ్యయనము చేయడం ముఖ్యం. దశల వారీగా ప్రసంగం తయారుచేసే పద్ధతి క్రింద ఇవ్వబడింది.

**<u>"సరైన భాగాలుగా:"</u>** - బైబిల్ మొత్తంలో గాని, మరియు బైబిల్ లోని అన్ని భాగాలలోగాని రెండు ప్రధాన ఉద్దేశ్యాలు ఉన్నాయి. అవేమిటంటే, దేవుడు, బైబిల్ ద్వారా పాపిలో పశ్చాత్తాపాన్ని మరియు తదుపరి యేసులో విశ్వాసాన్ని కలుగ చేస్తాడు.

## ధర్మ శాస్త్రము – గలతీ 3:10

ధర్మశాస్త్రము విధించిన క్రియలకు సంబంధులందరు శాపమునకు లోనైయున్నారు. ఎందుకనగా ధర్మశాస్త్ర గ్రంథమందు వ్రాయబడిన విధులన్నియు చేయుటయందు నిలుకడగా ఉండని ప్రతివాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడియున్నది.

1. ధర్మశాస్త్రము - మొదట, దేవుని ధర్మ శాస్త్రం మనుష్యులను శిక్షించి చంపునదిగా ఉన్నది. ప్రతి ఒక్కరిలో పాపం మరియు అహంకారం ఉంది. ప్రతి వ్యక్తిలో యొక ఒక భాగం "యేసు లేకుండా పరలోకానికి వెళ్ళడానికి నేను బాగున్నాను" అని అనుకుంటాడు. ప్రతి వ్యక్తిలో మరియొక భాగము దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తుంది. దీనినే బైబిల్ ఈ "పాత ఆదాము" అని పిలుస్తుంది మరియు మన పని ఏమంటే ఈ పాత ఆదామును ధర్మ శాస్త్రము ద్వారా నిర్మూలన చేయడం. మనం ఏమి చేయాలని ఆయన కోరుతున్నాడో దేవుని ధర్మశాస్త్రము మనకు చెబుతోంది. ఇది మన పాపాన్ని మరియు దేవుని ఉగ్రతను చూపిస్తుంది. ధర్మశాస్త్రాన్ని పాటించడం ద్వారా మనం రక్షించబడలేము ఈ విషయమై మనం ఎంత తీవ్రంగా ప్రయత్నించిన కాపాడబడలేము. మనం సంపూర్ణంగా పవిత్రంగా ఉండాలని ఇది ఆదేశిస్తున్నది. కాని ప్రతిరోజు మనం విఫలమవుతున్నాము. దేవుని సంతోషపరచే విధంగా జీవించే జీవితంలో నడిపించే శక్తి ధర్మశాస్త్రము మనకివ్వదు.

## సువార్త – ఎఫెస్సి. 2:4-6

అయినను దేవుడు కరుణాసంపన్నుడై యుండి, మనము మన అపరాధములచేత చచ్చినవారమై యుండినప్పుడు సయితము మనయెడల చూపిన తన మహా ప్రేమచేత మనలను క్రీసు చూపిన తన మహా ప్రేమచేత మనలను క్రీసు క్రీస్తుయేసునందు ఆయన మనకు చేసిన ఉపకారముద్వారా అత్యధికమైన తన కృపా మహదైశ్వర్యమును రాబోవు యుగములలో కనుపరచునిమిత్తము, క్రీస్తుయేసునందు మనలను ఆయనతోకూడ లేపి, పరలోకమందు ఆయనతోకూడ కూర్చుండబెట్టెను

2. సువార్త – రెండవదిగా దేవుని వాక్యం మనలను రక్షించేదిగా ఉన్నది. ఈ సువార్త (యేసు గురించిన శుభ వార్త) మనల్ని రక్షించడానికి దేవుడు ఏమి చేశాడో మనకు చెబుతోంది. ఇది మన రక్షకుని మరియు దేవుని క్రుపను మనకు చూపిస్తుంది. ఇది మనము సంపాదించలేని పవిత్రతను మనకు ఇస్తుంది. యేసు ద్వారా మరియు యేసు చేసిన కార్యం కారణంగా, మన జీవితాలు పరిపూర్ణమని దేవుడు ప్రకటిస్తున్నాడు. ఈ శుభవార్త మనకు మరింత దైవిక జీవితాన్ని, రోజువారీ జీవించటానికి శక్తినిస్తుంది.



ఈ స్పష్టం చేయడానికి ఈ పట్టిక సహాయపడుతుంది:






| ధర్మశాస్త్రము | సువార్త |
|---|---|
| **మనం ఖచ్చితంగా ఏమిచేయాలో చెబుతుంది** | **క్రీస్తు ఏమి చేసాడో చెబుతుంది** |
| **మనం పాపులమని చెబుతుంది** | **మనం నీతిమంతులని ప్రకటిస్తోంది** |
| **ఆదేశిస్తున్నది** | **వాగ్దానమిస్తున్నది** |
| **పాపాన్ని గుర్తించును** | **కృపను ప్రకటిస్తున్నది** |
| **శిక్ష వేయును** | **క్షమించును** |
| **కోపం, ఉగ్రత మరియు దౌర్జన్యం** | **దయ, జాలి మరియు ప్రేమ** |
| **మన క్రింద ఉన్న పాతాళాన్ని బట్టబయలు చేస్తుంది** | **పైన ఉన్న పరలోకాన్ని తెరస్తుంది** |
| **నీవు నేరస్తుడవు అంటున్నది** | **నీవు నేరస్తుడవు కావు అంటున్నది** |
| **రక్షించలేదు** | **సంపూర్ణంగా రక్షించగలదు** |
| **మరణం తెచ్చును** | **జీవమును ఇచ్చును.** |

మీరు ప్రసంగిస్తున్న ప్రతి ప్రసంగముప పాపాన్ని "చంపేదిగా" మరియు హృదయాన్ని "బ్రతికించేదిగా" ఉండవలెను. మీరు పాపం ద్వార కలుగు దుష్టత్వాన్ని ప్రజలకి చూపించాలి, మరియు అప్పుడు మనము క్షమించబడటానికి మరియు మనం పరలోకం వెళ్ళడానికి దేవుడు చేసిన గొప్ప కార్యం అనగా తన యొక్క నిర్దోషమైన కుమారుని అవమానకరమైన మరణానికి పంపిన దేవుని గొప్ప ప్రేమను చూపించాలి. ప్రసంగం ద్వారా మీ ఉద్దేశ్యం నెరవేరడానికి మరొక మార్గం ఇక్కడ ఉంది:

- **సౌకర్యవంతమైన పాపం ఏమి చేస్తుందో చెప్పి హృదయాన్ని భయపెట్టండి.**
- **పాపంవలన భయపడుచున్న హృదయానికి సువార్తతో ఒదార్చండి**

అన్నిటికంటే ముఖ్యంగా, ప్రతి ప్రసంగం ద్వారా ఈ విధంగా చేయడానికి ప్రయత్నించాలి:

***"యేసు కారణంగా పాపాలన్నీ స్వేచ్చగా క్షమించబడుచున్నాయని చూపించండి!"***

**అభ్యాసం: ఈ క్రింది వాక్యాల్లో ధర్మ శాస్త్రము మరియు సువార్తను గుర్తించండి**

___1. మార్కు 16:16a
___ 2. మార్కు 16:16b
___ 3. నిర్గమ 20:7
___ 4. మత్తయి 22:37
___ 5. రోమా 3:23
___ 6. రోమా 3:24
___ 7. యోహాను 3:16
___ 8. మత్తయి 11:28
___ 9. అపో.కా 16:31
___ 10. రోమా 6:23a



## ఒక్కొక్క దశ:

**1వ దశ: ప్రార్థన** - డాక్టర్ మార్టిన్ లూథర్ ఈవిధంగా చెప్పారు " ప్రసంగ విషయం గురించి బాగా ప్రార్థించడం అనేది సగం అధ్యయనంతో సమానం." ఎందుకంటే ఈ ప్రసంగ కార్యక్రమము ద్వారా దేవుడే స్వయంగా, తన వాక్యం ద్వారా నిన్ను వెలిగించి తద్వారా ఆవాక్యం నీ ప్రజలలోనికి వెళ్ళడానికి పరిశుద్ధాత్మద్వారా పని జరిగించ బోతున్నాడు గనుక ప్రార్థనా పూర్వకంగా సిద్ధ పడడం ఎంతో అవసరం. రక్షకుని గురించి మాట్లాడటానికి మీకు దైవిక జ్ఞానం మరియు ధైర్యం అవసరం. "అడుగుడి మీకు ఇవ్వబడును" ఇక్కడ కీర్తనల నుండి ఒక మంచి ప్రార్థన:



### కీర్తన 19:14

యెహోవా, నా ఆశ్రయదుర్గమా, నా విమోచకుడా, నా నోటి మాటలును నా హృదయ ధ్యానమును నీ దృష్టికి అంగీకారములగును గాక .

**2 వ దశ: అంశాన్ని ఎంచుకోవడం** - మీ ప్రసంగం బైబిల్ లోని ఒక భాగం నుండి తయారుచేయాలి. దీనికి ఉత్తమ మార్గం ఏమంటే పెరికపి అని పిలువబడే అంశాల జాబితాను అనుసరించడం మంచిది. అనగా ప్రతి ఆదివారం సంఘ సంవత్సర కాలెండర్ ప్రకారం లేఖనాలు జాబితా ఉంటుంది. అందులో పాత నిబంధన, సువార్త, మరియు పత్రికల లేఖనాల ఎంపికలతో సహా ఇవ్వబడిన జాబితా. నూతనంగా సేవకులైనవారు తేలికగా ఉండటానికి ఒక సంవత్సరం పాటు సువార్తలనుండి అంశాలను తీసుకోవడం ఉత్తమం. అప్పుడు మీరు పాత నిబంధన మరియు పత్రికల నుండి ఎంపిక చేసుకోవచ్చు. ఇక్కడ పెరికపి ఉపయోగించేందుకు కొన్ని మంచి కారణాలు ఈ క్రింద ఉన్నాయి:

- సంవత్సమంతా మనం ఎన్నుకొనే బైబిలు అంశాలకు మంచి సంతులనం ఉంటుంది.
- బోధకుడు కొత్త దానిని అధ్యయనం చేయటం ద్వారా నేర్చుకోవడమే కాక ప్రజలకు దానిని చక్కగా ప్రదర్శిస్తాడు
- బోధకుడు తనకు ఇష్టమైన విషయాలకి మళ్ళీ మళ్ళీ వెళ్ళకుండా వినేవారికి క్రొత్తగా ఉండేలా చూసుకోవాలి.

**3వ దశ: అంశాన్ని లోతుగా అధ్యయనం చేయడం** – మనం ప్రసంగం కొరకు ఎంచుకున్న అంశం ఏ అధ్యాయంలో ఉన్నదో ఆ అధ్యాయమంతా మరియు వీలైతే పుస్తకమంతా చదివి సమీక్షించడం మంచిది. అప్పుడు మనకు సందర్భం బాగా అర్థం కాగలదు. ఈ ప్రశ్నలు మీకు మీరే వేసుకోండి జవాబులు తెలుసుకోండి.

- అసలు రచయిత ఎవరు?
- అసలు పాఠకులు ఎవరు?
- మనకు ఈ పుస్తకం ఇవ్వడంలో పరిశుద్ధాత్మ యొక్క ఉద్దేశ్యం ఏమిటి?
- అంశ వచనం ఉన్న అధ్యాయం యొక్క ప్రత్యేక ప్రయోజనం ఏమిటి?




ఇప్పుడు, ప్రసంగ పాఠం యొక్క లోతైన అధ్యయనానికి వెళ్లండి. మీరు హీబ్రూ లేదా గ్రీకు భాషలో అధ్యయనము చేయగలిగిన సామర్థ్యం కలిగి ఉంటే, అసలు పాఠమును హెబ్రీ మరియు గ్రీకు భాషలో రాయండి మరియు తెలియని పదాలు అర్థం తెలుసుకొండి.

మీరు గ్రీక్ మరియు హీబ్రూ సామర్థ్యాన్ని కలిగి లేకుంటే, ఈ దశలను అనుసరించండి:

- మీ స్వంత భాషలో బైబిల్ గ్రంథం నుండి ఒక్కొక్క వచనం వ్రాయండి. నెమ్మదిగా మరియు ఆలోచనాపూర్వకంగా ప్రతి వచనం మీరు సమయం తీసుకుని వ్రాస్తున్నపుడు, ఆ వచనంలోని పదాల ద్వారా మీరు ఒక గొప్ప లాభకరమైన ఆత్మీయ అర్థాలు పొందుతారు
- వాడుక భాష బైబిల్ గాని లేదా మరోక తెలుగు తర్జుమా మీ దగ్గర ఉంటె మీరు వ్రాసిన దానితో సరిపోల్చండి. మీకు ఇంటర్నెట్ యాక్సెస్ ఉంటే, మీరు బైబిల్ను అనేక భాషలలో www.biblegateway.com లో కనుగొనవచ్చు. బైబిలు అధ్యయనం కోసం మరో సహాయకరమైన వెబ్ సైట్ www.biblehub.com
- మనం ధ్యానిస్తున్న అంశం గురించి బైబిల్ లోని ఇతర పుస్తకాల నుండి కూడా వచనాలు కనుగొని వ్రాయండి.
- మీరు ఎన్నుకున్న అంశం గురించి ధ్యానిస్తున్నపుడు దాని యొక్క అర్థం గురించి మీ మనస్సులో ఎదురవుతున్న ప్రశ్నలను వ్రాయండి. మీరు ప్రశ్నలకు సమాధానాన్ని తెలియకపోతే, దాని గురించి మరొక పాస్టర్ లేదా బైబిలు విద్యార్థితో మాట్లాడండి.
- ఈ ప్రత్యేకమైన వాక్యము మీ చర్చి యొక్క సభ్యులకు ఎలా వర్తిస్తుందనే దాని గురించి గమనికలు తయారు చేసుకోండి.

మీరు మీ అధ్యయనాన్ని పూర్తి చేసిన తర్వాత, 4వ దశకు వెళ్ళండి:




## 4వ దశ: ఈ క్రింది ప్రశ్నలను అడగండి మరియు సమాధానం ఇవ్వండి:

- మీ లేఖన భాగం ధర్మశాస్త్రము గురించి ఏమి చెప్తుంది? (ధర్మ శాస్త్రము అనేది దేవుని ఆదేశం ప్రకారం మనం అనుసరించుటకు దేవుడు మనకిచ్చిన 10 ఆజ్ఞలు మరియు ఆ 10 ఆజ్ఞలను మనం విచ్చిన్నం చేస్తే మనం ఎదుర్కోనవలసిన పరిణామాలు ధర్మ శాస్త్రము తెలియ జేయుచున్నది.

  *ఎవరైనా తమ పాపములో సుఖంగా ఉంటే, ఈ లేఖనం వారిని ఎలా భయపెట్టగలదు?*
- మనం తీసుకున్న లేఖన భాగం సువార్త గురించి ఏమి చెప్తుంది? (సువార్త అనేది దేవుడు తన కృప ద్వారా, మనకు బహుమానంగా అందించబడిన తన కుమారుడైన యేసు ద్వారా మనకు చేసింది మరియు చేయు చున్నది.)

  *ఒకడు తమ పాపములో భయపడితే, ఈ లేఖనభాగం వారికి ఓదార్పును ఎలా తెస్తుంది?*
- దేవుడు తన ప్రజలకు మన లేఖన భాగం నుండి తెలపాలని కోరుకుంటున్న ఒక ప్రధాన అంశం ఏమిటి? **[ఇది మీ ప్రసంగం యొక్క అంశం.]**
- ఇప్పుడైతే యేసు పూర్తిగా పాపపు రుణాన్ని స్వతంత్రంగా చెల్లించాడని, క్రైస్తవుడు ఇప్పుడు తన జీవితాన్ని ఎలా జీవించాలనే దాని గురించి ఈ లేఖన భాగం ఏమి చెప్తుంది?

## తీతు 2:13-14 (సత్క్రియలు విశ్వాసంను <u>అనుసరిస్తాయి</u>)

అనగా మహా దేవుడును మన రక్షకుడునైన యేసుక్రీస్తు మహిమయొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచు, ఈ లోకములో స్వస్థబుద్ధితోను నీతితోను, భక్తితోను బ్రదుకుచుండవలెను 14 ఆయన సమస్తమైన దుర్నీతినుండి మనలను విమోచించి, సత్క్రియలయందాసక్తిగల ప్రజలను తన కోసరము పవిత్రపరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్నుతానే మనకొరకు అర్పించుకొనెను. అనగా మహా దేవుడును మన రక్షకుడునైన

యేసుక్రీస్తు మహిమయొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచు, ఈ లోకములో స్వస్థబుద్ధితోను నీతితోను, భక్తితోను బ్రదుకుచుండవలెను.



**5 వ దశ: ప్రసంగం వ్రాయడం:** చెప్పాలని అనుకున్న ప్రసంగాన్ని మొదటినుండి చివరి వరకు పూర్తిగా వ్రాసుకోవడం అనేది చాలామంది బోధకులకు మంచిది. ఇది చాలామంది బోధకులచేత కూడా సిఫార్సు చేయబడింది. కొందరు బోధకులైతే కొద్దిగా నోట్స్ మరియు సంగ్రహంగా ప్రసంగాన్ని క్లుప్తంగా వ్రాసుకొని ప్రసంగాన్ని చెయగల సామర్థ్యాన్ని కలిగి ఉంటారు. మరి కొందరు బోధకులైతే పూర్తిగా ప్రసంగాన్ని జ్ఞాపకం ఉంచుకొని మాట్లాడటానికి ఒక ప్రత్యేక వరాన్ని కలిగి ఉన్నారు. ఏమైన దేవుడు మీకు ఇచ్చిన బహుమతులను ఉపయోగించుకోండి కానీ దేవుని వాక్య అధ్యయనం మరియు బోధించే విషయానికి వస్తే "సత్వరమార్గాలు" (shortcuts) తీసుకోకండి!

ఒక మంచి ప్రసంగం నిర్మాణం కోసం క్రింది ఉదాహరణ పరిగణించండి:

### A. ప్రసంగ ఉపోద్ఘాతం:

- 4వ (పైన) దశ నుండి "ఒక ప్రధాన ఆలోచన" తీసుకొండి మరియు బైబిల్ నుండి ఒక కథ చెప్పండి, లేదా రోజువారీ జీవితంలో నుండి, అదే ఆలోచన ఒక ఉదాహరణ తీసుకొండి.
- మీ ప్రసంగం దేని గురించో ప్రజలకు చెప్పండి..
- ప్రసంగం యొక్క ప్రధాన అంశం ప్రకటించండి.

### B. ప్రసంగ నిర్మాణం:

- అసలు రచయిత తన కాలపు ప్రజలకు ఏమి చెబుతున్నాడో, ఎందుకు చెప్పాలో వివరించండి.
- వాటి యొక్క అర్థం నేటి కాలానికి ఎలా ఉపయోగమో మీ శ్రోతలకు చెప్పండి. ఉదాహరణలు ఉపయోగించండి.
- మన ప్రతి ప్రసంగంలో మనలో ఉన్న పాత ఆదాము (ప్రతి వ్యక్తిలోని పాపభరితమైన భాగం) చంపబడాలనేది పాపానికి సంబంధించిన దేవుని ఆదేశాలు మరియు తీర్పు అని చెప్పడం గుర్తుంచుకోండి.
- ప్రభువైన యేసు మన తరపున ధర్మశాస్త్ర విధిని నేరవేర్చి మన కొరకైన శిక్షను ఆయనపై వేసికొని మనకు పాప క్షమాపణ ఎలా కలిగించారో మన ప్రసంగంలో చెప్పి ప్రజలను ఓదార్చవలసి యున్నదని గుర్తుంచుకోండి.

### C. ప్రసంగం యొక్క ముగింపు:

- ముంగిపులో సంఘస్తులందరికి మన ప్రసంగం అంశం గుర్తుండేలా మరల ఒకసారి ప్రసంగ అంశాన్ని మరోసారి చెప్పాలి.
- దేవుని గొప్ప కృపలో సంతోషించుటకు, మరియు దేవుని ప్రజలముగా, మరింత, ఎక్కువగా జీవించడానికి వారిని పురిగొల్పుము.

ప్రసంగం సిద్ధపాటు ముగిసిన తరువాత ఈ పరీక్షను పెట్టుకోండి: ఈ ప్రసంగం ద్వారా యేసు మన పాపాలన్నీ ఉచితంగా క్షమించబడ్డాయని చెప్పగలిగిందా?
అది లేకపోతే – మరల ప్రారంభించు!






ధర్మ శాస్త్రం మరియు ముఖ్యంగా సువార్తను బాగా గుర్తుంచుకొనండి

## నివారించవలసిన సమస్యలు

### సమస్య #1: సువార్త లేకపోవడం!



**ఈ చిత్రంలో ఏమి తప్పు ఉంది?**

ఈ బండి ఏమాత్రం ముందుకు కదలదనేది స్పష్టం. గుర్రం బండికి ముందు ఉండాలి, దాని వెనుక కాదు! క్రీస్తు మన పాపాలను క్షమించేందుకు ఏమి చేశాడో మాట్లాడేదానికి బదులు క్రైస్తవుడు ఏమి చేయాలి అనే విషయం ముందుగా మాట్లాడడం అంటే బోధకుడు పై బొమ్మలోని తప్పు చేసినట్లే. యేసు గురించిన సువార్త నిజమైన శక్తి (గుర్రం), ప్రజలు దేవునికొరకు జీవించాలని కోరుకుంటున్నారు (అదే బండి). క్రైస్తవుడు ఏమి చేయాలని దేవుడు కోరుతున్నాడో క్రైస్తవులకు చెప్పే ముందు, వారికి యేసు చేసిన శిలువయాగం గురించి వారికి తెలియజేయండి!

గలతీ 2:20 గురించిన ప్రసంగం యొక్క ఈ చెడ్డ ఆకృతిని పరిశీలిద్దాం:

**గలతీ 2:20**

నేను క్రీస్తుతోకూడ సిలువ వేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నే నిప్పుడు శరీర మందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారునియందలి విశ్వాసము వలన జీవించుచున్నాను.

అంశం: **"దేవుని కొరకు జీవించండి!"**

1. ప్రపంచం చాలా చెడ్డది
   (దుష్టత్వానికి ఉదాహరణలు ఇవ్వండి)
2. క్రైస్తవుడు పవిత్రంగా ఉండాలి
   (పవిత్ర జీవనానికి ఉదాహరణలు ఇవ్వండి)

పైన ప్రసంగంలో చెప్పబడినవి నిజమే అయినా, అది ఇంకా తప్పుగానే ఉంది. ప్రసంగంలో సువార్త లేదు. ఈ ఉపన్యాసం విన్న తరువాత, వినేవాడు రెండు విషయాలలో ఒకటి చెబుతాడు:

- "నేను చేస్తున్నాను కాబట్టి, నేను మంచిగా ఉండాలి!" [ఇది అహంకారం అవుతుంది]
- "నేను అలా చేయకపోతే, నేను కోల్పోతాను!" [ఈ నిరాశ ఉంటుంది]

వేరే రూపురేఖలతో అదే అంశాన్ని ఇప్పుడు మరల పరిశీలిద్దాం:

అంశం : **"క్రీస్తు నా జీవితము!"**

1. **క్రీస్తు మరణించినప్పుడు, నా పాపాలు కూడా చనిపోయాయి**
2. **నేను ఇప్పుడు జీవిస్తున్న సంతోష జీవితమంతా ఆయన ద్వారా వచ్చినదే**

ఈ ప్రసంగం సరైన క్రమంలో ఉంచితే ఇలా ఉంటుంది:

1) నా భయంకరమైన పాపాలు యేసుకు మరణాన్ని కలిగించాయి [ధర్మ శాస్త్రం],

2) యేసు మరణం మరియు పునరుత్థానం నా పాపములను తీసివేసి శాశ్వతమైన నిత్య జీవితాన్ని [సువార్త], నాకు ఇచ్చింది

3) ఇప్పుడు నాజీవితాన్ని క్రీస్తుకొరకు గడపాలని కోరుకుంటున్నాను! [సత్క్రియలు]

గుర్రం (సువార్త) బండిని (సత్క్రియలు) ఎలా లాగుతుందో గమనించండి.

ప్రసంగము యొక్క ప్రాధమిక ఉద్దేశ్యం

*"యేసు ద్వారా పాపములు క్షమించబడుతున్నా యని చూపుట" అని మర్చిపోవద్దు!*


**సమస్య #2: చాలా ఆలోచనలు**

పేజీ 6 నుండి ఈ ప్రశ్నను గుర్తుంచుకో:

- తన ప్రజలను ఈ లేఖన భాగం నుండి ఏమి తెలుసుకోవాలని దేవుడు కోరుకుంటున్న ఒక ప్రధాన ఆలోచన ఏమిటి?


  [ఇది మీ ప్రసంగం యొక్క అంశం.]

అనుభవజ్ఞులు కాని బోధకులతో ఉన్న ఒక సాధారణ సమస్య ఏమంటే ప్రధాన ఉద్దేశ్యం మీద దృష్టి పెట్టకుండా, వారు ఒక ప్రసంగంలో అనేక ఆలోచనలను జోడిస్తారు. ఇక్కడ ఒక ఉదాహరణ చూడండి:



**గుళ్ళ తుపాకి శైలిని పోలిన ప్రసంగం:**

*మీరు చాలా మంచి ఆలోచనలు గురించి మాట్లాడతారు, కానీ వాటిలో ఏ ఒక్కటి కూడా శ్రోతల హృదయాన్ని లోతుగా నాటలేదు. మునిగిపోతుంది. అతను చర్చివదిలి వెళ్ళేటప్పుడు "ఇది ఒక మంచి ప్రసంగం, కానీ నేను నిజంగా దాని గురించి ఏమికూడా చెప్పలేను!" అంటాడు.*



**పిస్తోలు శైలిని పోలిన ప్రసంగం:**

*మీరు ధర్మ శాస్త్రం మరియు సువార్త రెండింటినీ ప్రదర్శించే లేఖన భాగం ఉన్న ఒక ప్రధాన అంశం గురించి ప్రసంగించండి. ఈ ప్రధాన ఆలోచన ఒక వ్యక్తి యొక్క హృదయాన్ని సూటిగా కొట్టేస్తుంది. అతను చర్చిని వదిలి వెళ్ళేటప్పుడు ఈ విధంగా ఆలోచన చేయగలడు "నేను ఈ అంశాన్ని గుర్తుంచుకోగలను! నాకు కొరకు ఎంత గొప్ప రక్షకుడు ఉన్నాడు!"*

కొన్నిసార్లు అనుభవం లేని బోధకుడు లేఖన భాగం యొక్క మొదటి వచనం చదివి, దాని గురించి కొన్ని విషయాలు చెపుతారు, రెండవ వచనం చదివి దాని గురించి కొన్ని కొన్ని విషయాలు చెబుతాడు. ఇది ఒక ప్రసంగం కాదు! దీనికి బదులుగా, ఒక ప్రధాన ఆలోచన పొందడానికి అంతటా అనేక మార్గాలు ఉపయోగించండి.

***– God bless your efforts to proclaim His saving message to His people!***

# IMMANUEL BIBLE COLLEGE

Christianpet  NIDUBROLU

**ప్రసంగము అధ్యయన వర్క్ షీట్** తారీఖు : _______________

**1) ప్రార్థన !** *కీర్తన 19:14* - యెహోవా, నా ఆశ్రయదుర్గమా, నా విమోచకుడా, నా నోటి మాటలును నా హృదయ ధ్యానమునునీ దృష్టికి అంగీకారములగును గాక .

**2) అంశాన్ని ఎన్నుకొనుట:** __________________________

**3) లేఖన భాగాన్ని చదవండి:**

నేపథ్యము:

- అసలు రచయిత ఎవరు?

- అసలు పాఠకులు ఎవరు?

- ఈ పుస్తకం ఇవ్వడంలో పరిశుద్ధాత్మ ఉద్దేశమేమిటి??

- తీసుకొనబడిన వాక్యం ఉన్న ప్రత్యేక అధ్యాయం యొక్క ఉద్దేశ్యం ఏమిటి??

**ప్రతి వచనాన్ని వ్రాసి దాని తాలుకు నోట్స్ వ్రాయండి**

ప్రత్యేకమైన కాగితంపై, ఈ క్రింది విధంగా మూడు కాలమ్స్ లో  వచనాలు మరియు మీ గమనికలను రాయండి

| వచనం | ఇతర క్రాస్ రిఫెరెన్సెస్ (ఇతర లేఖనాలు ) | ప్రశ్నలు మరియు ఆలోచనలు |
|---|---|---|
| | | |
| | | |

**4) ఈ క్రింది ప్రశ్నలను అడగండి మరియు సమాధానాలు ఇవ్వండి:**

**ధర్మశాస్త్రము గురించి ఈ లేఖనభాగం ఏమి చెప్తుంది?** (పది ఆజ్ఞల ప్రకారం, దేవుడు మనము అనుసరించుటకు ఇచ్చిన ఆదేశాలు మరియు వాటిని మనం అతిక్రమిస్తే కలుగు పరిణామాలు ధర్మశాస్త్రము వివరిస్తుంది.) ఎవరైనా వారి పాపంలో సుఖంగా ఉంటే, ఈ లేఖనం వారికి ఎలా భయపెడుతుంది?

సువార్త **గురించి ఈ లేఖనభాగం ఏమి చెప్తుంది?** (దేవుని యొక్క బహుమతి తన కుమారుడైన యేసు ద్వారా కృప ద్వారా మన కొరకు చేసిన మరియు చేసున్నదే సువార్త.) ఎవరైనా వారి పాపం గురించి భయపడ్డారు అంటే, ఈ లేఖన భాగం వారికి ఎలా ఓదార్పు తెస్తుంది?

**దేవుడు తన ప్రజలను ఈ లేఖన భాగం నుండి తెలుసుకోవాలని కోరుకుంటున్న ఒక ముఖ్యమైన ఆలోచన ఏమిటి?**

(ఇది మీ ప్రసంగం యొక్క అంశం.)

**యేసు ఇప్పుడు పూర్తిగా మరియు ఉచితంగా పాపం రుణాన్ని చెల్లించాడని, క్రైస్తవుడు ఇప్పుడు తన జీవితాన్ని ఎలా జీవించాలనే దాని గురించి ఈ ప్రస్తుత లేఖన భాగం ఏమి చెప్తుంది?**

**5) ప్రసంగము వ్రాయండి**

| |
|---|
| ప్రసంగం సిద్ధపాటు ముగిసిన తరువాత ఈ పరీక్షను పెట్టుకోండి:<br>ఈ ప్రసంగం ద్వారా యేసు మన పాపాలన్నీ ఉచితంగా క్షమించబడ్డాయని చెప్పగలిగిందా?<br>అది లేకపోతే – మరల ప్రారంభించు! |

**ముగింపు - ఈ నోట్స్ ను సురక్షితమైన స్థలంలో ఉంచండి. తర్వాతిసారి మీరు లేఖన భాగాన్ని అధ్యయనం చేస్తే, మీరు వాటిని చూసి బైబిల్ యొక్క ఈ భాగం గురించి మీ జ్ఞానాన్ని ఇంకా పెంచుకోవచ్చు. -** ***God bless your efforts to proclaim His saving message to His people!***